చిన్నారిలోకం

గేయకథ

పిసినిగొట్టు అమ్మ

శ్రీ దివి నరసింహారావు

గుంటూరు దాపులో
కంబాల గరువులో
తాతిగాడను బాలుడుండె
తాతపేరు పెట్టారని,
తాతిగాడను పేరువచ్చె!
తాతిగాడి తల్లి పిసినారి
అయిదారు పాడిగేదల నుంచి
ఆదాయం నింపుతుంది సంచి!
ఓసారి తాతిగాడు
నెయ్యి వెయ్యమని,
నేర్పుగా అడిగాడు!
పెరుగు వెయ్యమని,
పొగిలి ఏడ్చాడు!
తాతిగాడి తల్లి పిసినారి
అయిదారు పాడిగేదల నుంచి
ఆదాయం నింపుతుంది సంచి!
ఓసారి తాతిగాడు
నెయ్యి వెయ్యమని,
నేర్పుగా అడిగాడు!
పెరుగు వెయ్యమని,
పొగిలి ఏడ్చాడు!
అమ్ముకొను అలవాటుపడి
అమ్మ ఒప్పుకొనలేదు.
పొద్దస్తమానము
ఎద్దువలె ఎండలో
పశులుకాచి, పాలు
తీసియిస్తుంటే
పిసినిగొట్టు అమ్మ!
పసిబిడ్డకైన, పాలు
పెరుగు, నేయి పెట్టదేల!
కుడితిబోసి పేడతీసి
గడ్డివేసి పెంచుచున్నా-
నేతిచుక్కను వేయదేమి!
"ఆశకలిగిన అమ్మకు!
లేశమైన, లేదు ప్రేమ!"
అని మదిలో ననుకున్నాడు
మన తాతిగాడు!
ఓనాడు అమ్మ నెయ్యికాస్తుంది!
నేతివాసన ఇల్లునిండె
నేతివాసన వేస్తే
ప్రీతిమన తాతిగాడికి-
భ్రాంతిగలిగింది తెగ!
ఒక్కచుక్క నేతిబొట్టు
ఒక్కనాడు ఎరుగడాయె!
అడిగిచూచాడు అమ్మని.
మిడిసిపడుతూ అమ్మ
వడిగా పిడతదించి
గట్టిగా గుడ్డమూతగట్టి
ఉట్టిపై పెట్టిపోయె పొరుగింటికి
ఉట్టి ఎత్తుగానున్నది!
గట్టిచిక్కే వచ్చె - లేకుంటే
అమ్మవచ్చులోన, నేయి
కమ్మగా తాగియుందు
ననుకొనె తాతిగాడు.
ఆలోచన ఒకటి
తనలోన కలిగింది!
కంచంలో అన్నాన్ని
కొంచెంగా పెట్టుకొని
ఉట్టికింద నూటిగా
పెట్టివుంచాడు కంచం!
ముల్లుగర్ర తీసుకుని
పిడతకింద పొడిచాడు,
తడవే నేతిధారకారసాగె!
కంచం అంచుదాకా నేయి
ముంచుకొచ్చింది!
ఆగవే యిక నేను తాగలేను!
ఆగమని పిడతతో సైగచేయ
నేతిధార ఆగలేదు.
తాతిగాడు భీతితో
తలబాదుకొనుచు చూడ
నేల తడిసిపోయె నేతితో!
గోలచేయుచు తాతిగాడు
నేలపడి తన్నుకొనియె!
తాతిగాడి తల్లివచ్చి,
నేలబడిన వాడిజూచి,
నేతిక్వాల్వల తీరుచూచి
గుండె బాదుకుంటూ!
కండెలు తేలేలా బాదింది
మన తాతిగాడిని!
గుండెచెదిరి చెమట
నిండుగా పోసింది.
ఆనాడు మొదలుకొని
ఆరు నెలల వరకు!
తీరని జబ్బుతో చిక్కి
సరములాగైనాడు బాలుడు!
ఆరు నెలలనుంచి
ఆదాయం పోయింది!
ఆలన, పాలన లేక గొడ్లు
పాలు యిచ్చుటలేదు!
గేదెల మేపువాడులేక
బాధలకు లోనయ్యింది అమ్మ!
డబ్బుమీద ఆశతోటి
అబ్బాయిని కొట్టాను!
యిబ్బందులుగలిగి, నాకు
డబ్బే కరువయ్యింది!
ఆనాడే కాస్తనెయ్యి
ఆడికేసి వుంటే,
నేడీబాధ ఎందుకొచ్చు
నని అమ్మ అనుకుంది!
ఆ నాటినుండి తాతిగాడికి
తాగినంత పాలు, పెరుగు, నేయి,
తగినంతగా దొరికె!
మిగిలినదే అమ్ముకొని
మిగులతృప్తి జెందె అమ్మ!

ఆ వేళ ఆదివారం. మా అన్నయ్య యముడిలా ఇంటిదగ్గరే ఉన్నాడు. అసలు నాకు మా అన్నయ్యను చూస్తేనే భయం. ఆయన ఇంటిదగ్గర వుంటే నేను వీధిలో వుండే వాణ్ణి. ఆయన ఆఫీసుకు వెళ్ళడం చూసి మరీ ఇంట్లోకి వెళ్లేవాణ్ణి. ఇంతాచేసి మా అన్నయ్య నన్ను ఎప్పుడూ కొట్టనూలేదు. తిట్టనూలేదు. కాని ఆడేవిటో ఆయన్ని చూడగానే నా కాళ్లు గజగజలాడేవి. చేతులు వణికేవి. మాట తడబడేది.

మానాన్న పోయినదగ్గరనుంచి నేను మా అన్నయ్యదగ్గరే ఉంటున్నాను. మా అన్నయ్య సంవత్సరానికో ఊరు బదిలీ అవుతుంటే నేనూ బదిలీ అయ్యేవాణ్ణి. ఈ తిరుగుడులో నా చదువు చాలవరకు దెబ్బతింది. అయినా నా చదువుగురించి మా అన్నయ్య శ్రద్ధ తీసుకుంటూనే ఉండేవాడు. మా వదిన కూడా నన్నెంతో ఆప్యాయంగా చూస్తుండేది.

అన్నయ్య ఇంట్లో ఉండటంచేత నేను బయటకు సాయంత్రం దాకా అలా అలా తిరిగివచ్చాను. భోంచేసి దీపంముందు కూర్చున్నాను. ఇంగ్లీషు పాఠం లంకించుకున్నాను నెమ్మదిగా చదివితే మా అన్నయ్య ఊరుకోడు. అందుకని గొంతు చించుకొని చదువుతున్నాను. కాసేపటికి నా స్థాయి క్రమంగా తగ్గింది. వంట ఇంట్లో నుంచి సంభాషణ సన్నగా నా చెవిని చేరింది. పుస్తకం పక్కకుపెట్టి చెవులు నిక్కించాను.

"ఏమండీ! పక్కింటివాళ్ళు ఇవ్వాళ్ళ సెకండుషో సినిమాకు వెళుతున్నారు. మనంకూడా వెడదామా?" అంది వదిన.

"ఆయనకేం! నెల తిరిగేసరికి రెండు వందల రూపాయలు తకీ మని చేతికొస్తాయి. ఎన్ని సార్లయినా సినిమాలకు వెడతారు. వాళ్లతో మన మెక్కడ వెళ్లగలం" అన్నాడు అన్నయ్య.

"అది కాదండీ! సినిమా చాలా బాగుందట. పక్కింటావిడ ఒకసారి చూడను కూడా చూసిందట. అయినా తృప్తితీరక మళ్లీ వెడుతోంది. మనల్ని కూడా రమ్మని మరీ మరీ చెప్పింది. ఏమంటారు?" అని అడిగింది వదిన.

మజ్జిగన్నం జుర్రడంలో మా అన్నయ్య అన్నమాటలు నాకు సరిగా వినిపించలేదు. చెయ్యి కడుక్కుంటూ 'సరేలే'! అన్న ముక్క మాత్రం వినిపించింది.

నాకు ఎక్కడలేని సంతోషం ఒక్కసారే ఉబికి వచ్చింది. సినిమాకు వెళ్లడం అంటే నాకు అంతసరదా! పాఠం చదువుతూనే ఉన్నాను. కాని నా దృష్టి దానిమీద లేదు. సినిమా మీదకు పోయింది.

అనుకున్నట్టుగానే మా అన్నయ్య, వదిన, నేను, మా పక్కింటి వాళ్ళు రెండో ఆట సినిమాకు బయలుదేరాం. మేమంతా సైకిళ్ళ రిక్షాలలో కూర్చున్నాం. కాని మా పక్కింటి ఆయన కూర్చోడానికి చోటు చాలింది కాదు. మా అన్నయ్య మరో రిక్షా తీసుకురావడానికి వెళ్లబోతుంటే పక్కింటాయన వద్దన్నాడు. తన సైకిలు మీద మాతో కూడా వొచ్చాడు.

థియేటర్ దగ్గర ఇనుకవేస్తే రాలనంతమంది జనం వున్నారు. మాఇంటి పక్కాయన సైకిలు నా చేతికిచ్చి టిక్కెట్లు తేవడానికి వెళ్ళాడు. మా అన్నయ్య ఆడవాళ్ళను తీసుకుని ముందుకు వెళ్లాడు. నేను మాత్రం సైకిలుపట్టుకుని ఆ జనం వెనకనే నిలబడ్డాను. బుకింగ్ ఆఫీసుల దగ్గర జనం కిటకిటలాడిపోతున్నారు. ఒకళ్ళమీద ఒకళ్ళు పడి తోసుకుంటున్నారు. చొక్కాలు చినిగి పోతున్నాయి. మనుషులు నలిగిపోతున్నారు. ఎవరో వచ్చి నామీద పడ్డారు. నేను సైకిలు మీదపడ్డాను. సైకిలు మరొకరిమీద పడింది. ఆయన నేలకరచుకొని లబోదిబోమని మొత్తుకున్నాడు.

ఈసారి మరీవెనక్కువచ్చి నుంచున్నాను. టిక్కెట్లు తేవడానికి మాపక్కింటాయన వెళ్ళి చాలాసేపయింది. జనం పలచబడిపోయారు. కాని ఆయన ఎంతకీ టిక్కెట్లు తేవడంలేదు. పోనీ మా అన్నయ్య అయినా కనిపిస్తాడేమో అని చూశాను. ఎవరూ కనిపించలేదు. నా పరిస్థితి ఎలా ఉందో చెప్పలేను.

టిక్కెట్లుదొరకని వాళ్ళంతా వెళ్లిపోయారు. ఆటకూడా ప్రారంభించారు. కాని టిక్కెట్లకని వెళ్ళిన మా యింటిపక్కాయనా రాలేదు. మా అన్నయ్య మళ్ళీ అనుపించలేదు. పోనీ టిక్కెట్లు దొరక్కపోతే తిరిగి రావటానికి అంత ఆలస్యం ఎందుకవుతుంది? ఒకవేళ నన్ను మర్చిపోయి వాళ్లంతా సినిమాకు వెళ్ళారా? ఏమీ అర్థంకాక నా తల బద్దలవుతోంది. రెండు చేతులతోనూ సైకిలుహాండిల్ పట్టుకుని అలాగే నిలుచున్నాను చాలాసేపు.

కాళ్లు పీక్కుపోతున్నాయి. ఎంతసేపని అలా నిలబడగలను? పోనీ ఇంటికి వెడదామా అనుకున్నాను. 'అమ్మో! దారిలో 'గోరీలదొడ్డి' లేదూ?' అసలు నాకు పగటిపూటే గోరీలదొడ్డి మీదగుండా నడవడానికిభయం. అటువంటిది రాత్రిపూట ఒంటరిగా సైకిలు నడిపించుకుంటూ నడవడానికి నాకు గుండె చాలలేదు. పైగా నాకు సైకిలు తొక్కడంకూడా రాదాయె. ఒకవేళ నడిపించుకు పోతుంటే చీకట్లో ఎవరైనావచ్చి సైకిలు లాక్కుపోతే నాగతేంకాను?

ఇలా నామనస్సు పరిపరి విధాల పోయింది. సినిమా చూడ్డానికి వచ్చిన నాకు సైకిలు కాపలాకాసే అవస్థ పట్టింది. పోనీ థియేటర్‌లోకి వెళ్ళి మా అన్నయ్యనాపిలుద్దామనుకున్నాను. గేటుబట్టి కాపలామనిషిని ఎంత వేడుకున్నా నన్ను లోనికి పోనివ్వలేదు. గేటుదాటి లోనికొస్తే 'ఖబర్దార్' అని హెచ్చరించాడు నన్ను. నాకునిజంగా ఏడుపొచ్చినంత పనయింది. సైకిల్‌కు స్టాండువేసి దాని పక్కనే కూర్చున్నాను. సినిమా జనం ఎవరూలేరు. మిఠాయి బళ్ళవాళ్ళు, పిడతకింద పప్పువాళ్ళు, సోడా బడ్డీలవాళ్ళు మాత్రం చెదురుగా ఉన్నారు. ఆ వాతావరణం నాకు భరించరానంతభయంకలిగిస్తోంది.

దీనికితోడు విపరీతమైన దాహం వేస్తోంది. సోడా తాగుదామంటే డబ్బులు లేవు. కాఫీ హోటళ్లో మంచినీళ్ళు తాగుదామంటే నాకు తోడు సైకిలొకటుండె. అదికాస్తా నే అలా వెళ్ళగానే ఎవరేనా తీసుకుని ఉడాయిస్తే? నాకు నిజంగా మా ఇంటి పక్కాయనమీద చెడ్డ కోపం వచ్చింది. మా అన్నయ్యని లోపల్లోపలే తిట్టుకున్నాను. కనీసం నన్ను మా వదినైనా గుర్తు చేయలేక పోయిందే? ఆవిడ మీద నాకు మంట పుట్టుకొచ్చింది.

ఒక చేత్తో సైకిల్ రాడ్ పట్టుకుని, రెండో చెయ్యి గడ్డం కింద ఆనించుకుని అలాగే కూర్చొన్నట్లు పడ్డాను. నిద్ర ముంచుకుని వస్తోంది. ఏంచేస్తాను మరి! ఉండి ఉండి ఉలిక్కిపడి కళ్లు తెరిచేవాణ్ణి. సైకిల్ దగ్గర ఎవరో మనుషులు తారట్లాడుతున్నట్లు కనిపించింది కళ్ళు తెరిచాను. సైకిల్ పక్కనే ఎవరో మనిషి నిలబడి ఉన్నాడు. నేను లేవడంచూసి గబగబా వెళ్ళిపోయాడు. వాడు సైకిల్ ఎత్తుకు పోవడానికివచ్చినట్టు నాకు స్థిరపడింది. నా వాలకం అదీ చూసి వాడు నన్ను ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడనుకున్నాను. నిద్రపోగొట్టి, కళ్ళు బలవంతాన తెరుచుకుని కూర్చున్నాను. ఇంటర్‌వెల్ ఎప్పుడవుతుందా? అని కాచుకొచ్చున్నాను.

ఇంటర్‌వెల్ గంట మోగింది. జనం బయటకు రాసాగారు. మా అన్నయ్య వాళ్ళు బయటకువస్తారేమోనని కళ్లల్లో ఒత్తులు పెట్టుకు చూశాను. కాని ఎవరూ రాలేదు. అప్పటినాస్థితి ఎట్లా ఉందో ఏంచెప్పను? అప్పటికే అర్థరాత్రిదాటింది. చలివిపరీతంగావేస్తోంది ఆపుకోలేని నిద్ర ముంచుకొస్తోంది. సైకిలొకటి నా ప్రాణానికి ఊరి త్రాడులా ఉంది. అలాగే మళ్ళీ కూర్చుని కూర్చొన్నట్లు పడుతున్నాను. అలా ఎంతసేపు ఉన్నానో నాకు తెలీదు. కాని నా చేతిలోంచి సైకిల్ జారిపోగానే మేలుకున్నాను. కళ్ళు తెరచి చూసేసరికి సైకిల్ మీద ఎవడో మనిషి ఎక్కి వెళ్ళిపోతుండడం కనిపించింది.

"అదుగో! దొంగ, దొంగ! పట్టుకోండి! పట్టుకోండి. నా సైకిలు ఎత్తుకొని పారిపోతున్నాడు" అని ఎలుగెత్తి కేకలు పెట్టాను. అక్కడున్న కాఫీహోటళ్లోవాళ్ళు నలుగురైదుగురు నా కేకలు విని సైకిలు మీద పారిపోతున్న మనిషిని వెంబడించారు. నేనూ పరుగెత్తాను. కాని వాడు రోడ్డు మలుపుతిరిగి ఎటు పోయిందీ తెలియలేదు. ఏం చెయ్యడానికీ తోచక ఆ చీకట్లోనే అలా ముందుకు పరుగెత్తాను. మెయిన్‌రోడ్డు చేరుకున్నాను.

"ఏయ్, ఎవరనువ్వు? పరుగెత్తుతావెందుకు? ఆగు!" ఏదో కంఠం వినిపించింది. నా ప్రాణాలు పైనే పోయాయి. కాళ్లు తకీమని ఆగిపోయాయి. పోలీసు కానిస్టేబుల్ నా దగ్గరకు వచ్చాడు.

"నే... నే... నేను భాస్కర్‌రావు గా... గారి తమ్ముణ్ణండీ!" వణుకుతూ చెప్పాను.

నా వాలకం చూశాడు పోలీసు ఏదో జరిగిందని కనిపెట్టాడు. సావధానంగా నేను చెప్పింది విన్నాడు.

"అయితే స్టేషనుకు వెడదాం పద! అక్కడ స్టేట్‌మెంట్ ఇద్దువుగాని!" అని నన్ను తీసుకెళ్లాడు. స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ నేను చెప్పిందంతా రాసుకున్నాడు. సరిగా అదే సమయంలో మరో కానిస్టేబుల్ ఒక మనిషిని వెంటబెట్టుకు వచ్చాడు సైకిలుకూడా వెంటబెట్టుకు వచ్చాడు.

"సార్! ఈమనిషి లైటులేకుండా సైకిలుమీద కొట్టుతూ వస్తుంటే పట్టుకున్నాను. ఇతనిమీద నాకు అనుమానంగా ఉంది. దానికి తగ్గట్టు ఇతని సమాధానాలు కూడా అనుమానంగానే ఉన్నై. చూడండి సార్!" అన్నాడు కాని స్టేబుల్ కాల్యూట్ పెట్టి.

అది మా ఇంటి పక్కాయన సైకిలే. గుర్తులు చెప్పిన తరవాత హెడ్ కానిస్టేబుల్ ఆ సైకిలు నాకిచ్చాడు. "మరి నువ్వొక్కడివే ఇల్లిపోగలవా?" అడిగాడు నన్ను.

"అమ్మో! ఒక్కణ్ణే!" అరిచాను ఒక్కసారే. నాతోకూడా థియేటరు దగ్గరకు కానిస్టేబుల్ వచ్చాడు. అప్పటికే రెండు గంటలయింది. సినిమా మరో పదినిమిషాల్లో వదిలి పెడతారని కానిస్టేబుల్ కనుక్కుని చెప్పాడు. నన్ను దిగబెట్టి అతడు వెళ్లిపోయాడు.

సినిమావదిలిపెట్టారు. జనం తండోపతండాలుగా బయటకొచ్చి పడుతున్నారు. ఆ జనంలో అన్నయ్య ఎక్కడ కనిపిస్తాడు? ఎట్లా అయితేనేం చివరికి మా వాళ్లను చూశాను. బిగ్గరగా కేకలువేశాను. కాని వాళ్ళెవరూ నా కేకలు వినిపించుకోలేదు. ఆ సందడిలో వాళ్ళకు వినిపించలేదు గాబోలు. వాళ్లతో కలుసుకుందామా అంటే నాకు సైతాను సైకిలుండె ఆ జనంలోంచి మనిషి దూరి వెళ్ళడమే బ్రహ్మ ప్రళయం. ఇక సైకిలుతో ఏం వెళ్ళేది? నా కేదో పిచ్చి ఆవేశం వచ్చింది. గట్టిగా కేకలు పెట్టాను. మా అన్నయ్య వెనకాతల నడుస్తున్న మనిషి నాకేకలు విని మా అన్నయ్యను ఆపుచేయించాడు.

సినిమాలో విషయాలు చెప్పుకుంటూ మా అన్నయ్య, మా ఇంటి పక్కాయన పగలబడి నవ్వుకుంటున్నారు.

"ఏం రా? సినిమా ఎలా ఉందీ? బాగుందా?" అడిగాడు మా అన్నయ్య.

నాకు ఏడుపు కట్టలు తెంచుకు వచ్చింది.

"సినిమా చూస్తే నీకు అంతగా ఏడుపొచ్చించేదేంట్రా" అడిగాడు

నాకు దుఃఖం పొర్లుకు వస్తోంది ఏం చెప్పను? ఎలా చెప్పను?

"మీ పక్కనే కూర్చున్నాడుగా ఇప్పటిదాకా. ఆ మాత్రం తెలుసుకోలేదా?" అంది మా వదిన.

"మా దగ్గరెందుకు కూర్చున్నాడు. వాడు మీ దగ్గరేగా కూర్చుంది!" అంది మా వదిన, మా పక్కింటాయన భార్య ముఖంలోకి 'ఏంకాదా'? అన్నట్లు చూస్తూ.

నేను ఒక్కసారే బావురుమన్నాను. నడిరోడ్డుమీదనే ఏడుపు లంకించుకున్నాను. మరో పది నిముషాలకుగాని నేను మా మామూలు స్థితికి రాలేక పోయాను. థియేటరు బయట జరిగిన 'నా సినిమా' గురించి చెప్పాను. అందరూ నిర్విణ్ణులైపోయారు. మా అన్నయ్య చాలా బాధపడ్డాడు. వెంటనే జేబులో చెయ్యిపెట్టి ఒక రూపాయితీసి నా కిచ్చాడు.

ఆ క్షణంలో ఆ రూపాయి చూసేసరికి క్రితంరాత్రి నేను అనుభవించిన మానసికాందోళనలను మర్చిపోయాను. దానిని భద్రంగా దాచుకున్నాను.

ఆ మర్నాడు మా వదిన నా దగ్గర రూపాయి తీసుకుని కూరలవాడికి పావలా ఇచ్చింది. గాజుల బస్తుకి మిగిలిన ముప్పావలా చెల్లించింది. తరవాత మళ్ళీనాకా రూపాయి తిరిగి ఇస్తానంది. కాని అప్పటికీ ఇప్పటికీ మా వదిన నాకా రూపాయి తిరిగి ఇవ్వనేలేదు. మా అన్నయ్యవాళ్ళతో అప్పట్నించి మళ్ళీ నేను సినిమాకు వెడితేఒట్టు.

సినిమా

జాగ్‌తేరహో

(రేపటి తరువాయి)

భవనంలోని వందలాది జనం నిద్ర మేల్కొని అతని వెంటబడతారు.

వారి నుండి తప్పించుకొనే యత్నంలో ఆ పల్లెటూరి అమాయక యువకుడు ఆ మేడలోని ఒక భాగం లోనుండి మరోభాగంలోకి పారిపోతూ వలసి వస్తుంది ఈ సందర్భంలోనే అతడు నిజమైన దొంగలనూ, మోసగాళ్ళనూ స్వయంగా చూడగలుగుతాడు.

హడావుడిగా ఒకయింటి స్నానాల గదిలో ప్రవేశించగా అక్కడ ప్రేయసీ ప్రియుల రహస్య సమాగమాన్ని చూడగలుగుతాడు. అక్కడి నుండి తరమగా పేరొక గదిలో గుర్రపు పందాలకోసం నిద్రబోతున్న భార్య చేతి గాజులనే దొంగిలించడానికి యత్నిస్తున్న ఒక 'దొర'ను దర్శించుతాడు. అలాగే మరో చోట తప్పతాగిన పెద్దమనిషి ఇల్లాలిని పాటపాడి నృత్యం చేయమని నానా హింసలుపెట్టడం చూస్తాడు. ఇంకో చోట దొంగనోట్లముద్రణ, మరి వేరొకచోట దొంగసారా నిల్వలు ఇలాగే తెల్లవార్లూ తనను దొంగనితరుముతున్న జనాన్నుండి తప్పించుకొంటూ అనేకగదుల్లో అనేక విచిత్రాలను కళ్లారా చూస్తాడు. పెద్ద మనుష్యుల మంటూ పెద్దక బుర్లు చెప్పేవారిలో ఎంతటి నీచులంటారో స్వయంగా తెలుసుకొంటాడు. చిట్టచివరికి సైతాంతస్తు మిద్దెమీదనుండి తనను పట్టుకోడానికి గుమిగూడిన ప్రజలనుద్దేశించి పైవేదాంతాలు, పటాటోపంచూసి మనుష్యులను అంచనావేయడం అవివేకమని పుర్రెకో పూరితమైన చిన్న ప్రసంగం చేస్తాడు. తెల్లవారేసరికి అ భవంతిలోనుండి బయటపడి వేరే మరోచోట మరో యిల్లాలు యిచ్చిన నీటితో దాహం తీర్చుకొంటాడు.

ఆరుగంటలకాలంలో జరిగినకథను రెండున్నర గంటల్లో అతి రమ్యంగా చిత్రించారు.

కథారచయితలు శంభుమిత్ర, అమిత్ మైత్రా అనేయిద్దరు బెంగాలీ యువకులు. వారే ఈ చిత్రానికి దర్శకులుకూడా. ఇదేవీరి ప్రథమచిత్రమైనా బహు సమర్థవంతంగా దర్శకత్వాన్ని నిర్వహించారని చెప్పవచ్చు. సంభాషణలను అహమ్మద్ అబ్బాస్ వ్రాశారు సంగీతాన్ని సాలిల్ చౌదరి సమకూర్చారు.

ఈ చిత్రంలో నటించిన వారిలో మోతీలాల్, నిమ్మో, హరీసన్యాల్, ప్రదీప్‌కుమార్, నర్గిస్, సుమిత్ర, స్మృతి బిస్వాస్, సులోచనచటర్జీ మొదలు గాగల ప్రముఖ తారలున్నా, వారంతా చిన్న చిన్న పాత్రలనే నిర్వహించారు.

పల్లెటూరి యువకుని పాత్రను నిర్వహించిన రాజ్‌కపూర్ అమోఘంగా నటించాడు. చిత్రమంతటిలోనూ అతను రెండు పాత్రే మాట్లాడుతాడు. తతిమ్మదంతా మూగభాషే. చిత్రంలోని కథను ఈ మూగభాషలోనే తెలుపుతాడు. చిత్రంలోవున్న అయిదు పాటలూ, రెండు నృత్యాలూ చక్కగా వున్నాయి. పురుషులు మాత్రమే కట్టేస్తున్న ఒక పంజాబీ జానపద నృత్యం అత్యంత ఆకర్షణీయంగా వుంది

"ఏక్ దిన్ రాత్రే" అనే పేరుతో ఈ చిత్రాన్ని బెంగాలీ భాషలో కూడా తీశారు.

ప్రయోజనాత్మకమైన ఇతివృత్తాన్ని తీసుకొని, సృజనాత్మకమైన ప్రతిభతో రాజ్‌కపూర్ నిర్మించిన ఈ చిత్రం అన్నిరకాల ప్రేక్షకులను ఆకర్షించగలిగేదిగా వుంది.

—బొమ్మారెడ్డి

వార్తలు

ఇలవేల్పు శతదినోత్సవాలు

ఆంధ్రలో గుంటూరు, విశాఖపట్టణంలో జరుపుతారట. బెజవాడ, రాజమండ్రి, గుంటూరు, శతదినోత్సవాలు గుంటూరులోను, విజయనగరం, కాకినాడ, విశాఖపట్టణం శతదినోత్సవాలు విశాఖపట్టణంలో జరపటానికి నిర్మాతలు నిశ్చయించారనితెలుస్తూంది.

రక్తకన్నీరు

ఈ చిత్రం అరవదేశంలో ఎంతో విజయవంతంగానడిచింది. ఈచిత్రంలో సాంఘికంగా ఏమ్యాభావంతో జాడబడే కష్టులోగి సమాజంలోని అవినీతిని, అక్రమాలను విమర్శించటం ముఖ్యం. అరవదేశంలో నెలలకు నెలలు నటుడు యం. కె. రాధ ప్రదర్శించిన రక్తకన్నీరు నాటకం మూలం.

ఈ నాటకం ప్రదర్శించేటప్పుడు పైనటుడు ఆరోజు వార్తాపత్రికలలో ఉండే వార్తలపైన తన వ్యాఖ్యానం కావించేవాడట. అందువలననే యం. కె. రాధ నటించిన పైనాటకం నెలల తరబడి ప్రదర్శించినా అతని వ్యాఖ్యానం మారుతూండటం, సంభాషణలు మారటం వలన చూచినవారే చూచే వారట.

ఈ చిత్రాన్ని తెలుగులో కామెంటరీతో విజయ పిక్చర్సువారు (డిస్ట్రిబ్యూటర్లు) విడుదలచేస్తున్నారు.

పరాశక్తి (తెలుగు)

ఎ. వి. యం వారి స్టూడియోలో నిర్మించబడిన సేమనల్ పిక్చర్సువారి పరాశక్తి తెలుగు చిత్రం విడుదల సెన్సారు యిబ్బందులచే చాలా కాలంగా వాయిదాపడింది. ఈచిత్రానికి ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లయిన విజయ పిక్చర్సు వారు రక్తకన్నీరు తర్వాత పై చిత్రమును విడుదలచేయుచున్నామని తెలియజేయుచున్నారు.

బిమల్ రాయ్ నిర్మించిన బుద్ధుని జీవితం

నవంబరు 24 వ తేదీ విడుదలచేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 9000 అడుగుల పూర్తి డాక్యుమంటరీ చిత్రం. భారతదేశంలో బౌద్ధయుగం సృష్టించిన చారిత్రక చిహ్నాలతో కూడి ఉంటుంది.

శాంతారాం నిర్మించిన భారత దేశంలోని జానపద నృత్యాలు

ఈ చిత్రం 9000 అడుగుల నిడివి ఉంటుంది. ఈ చిత్రం శాంతారాం ఇండియాలోని అన్నిప్రాంతాల జానపద నృత్యాలు గేవాకలర్‌లో నిర్మించారు. జనవరిలో విడుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

భారతదేశం - ప్రజలు - కళలు - సంస్కృతి

సోవియట్ కేమెరామన్ కార్మన్ నిర్మించిన ఈ చిత్రం కి కేలఅడుగులు ఉంటుంది. రమ్యకలర్‌లోఉంటుంది. మార్చినెలలో విడుదలవుతుందని తెలుస్తూంది.

భారత్‌దర్శన్ మొదలైన పూర్తి డాక్యుమెంటరీ చిత్రాల విజయంతో భారతప్రభుత్వ ఫిలిం డివిజనువారు పై చిత్రాలనునిర్మించారు. ఈ మూడు చిత్రాలలో భారత సంస్కృతిని ప్రతిబింబింపచేయడానికి తీవ్రకృషిజరిగింది.

కుమ్మరి-కుండలు



చిత్రకారుడు: శ్రీ పెల్లటూరి పూర్ణానందశర్మ

కల!

శ్రీ తాళ్ళపూడి వెంకటరమణ

కల గంటినే అమ్మ!
కలగంటినే!
కలలోన చిత్రాల
కనుగొంటినే!!
'కీ'కారులోననే
కీకారు పోయినటు...
కాగితపు పడవెక్కి
ఖండాలు తిరిగినటు...
॥కలగంటినే అమ్మ॥
బాలలకు ఒక చిన్న
రాజ్యమొచ్చిన యట్లు...
రాజ్యానికే నేను
రాజుగా అయినట్లు...
॥కలగంటినే అమ్మ॥
గాలి విమానమున
గగన సీమలోన -
తేలిపోయా నేను
సోలిపోయిన యట్లు
॥కలగంటినే అమ్మ॥
చంద్ర లోకములోకి
చంద్రుడూ ననుబిలిచి
విందులను యిచ్చి ఆ
నంద పరచిన యట్లు...
॥కలగంటినే అమ్మ॥
చుక్కలన్నీ ఎంతో
చూడ ముచ్చట పడి...
తమ లోకమునకు నను
దయచేయు మన్నట్లు...
॥కలగంటినే అమ్మ॥

బాలల్లారా!

బాలుల్లారా! బాలికలారా!
చిన్నారిలోకపు చిన్నల్లారా!
భావిప్రపంచపు పౌరుల్లారా!
ముద్దులు చిందే చిన్నినోళ్ళల్లో
తీయని పాటలు పాడండీ ఇక
చిరు గజ్జెలు ఘలుఘల్
మన గెంతుచు
హాయిగ ఆటలనే ఆడండీ!...
తోటి వారితో జట్టుగ ఉండీ
మంచి తనమును పెంచుక తిరిగీ
బీదసాదలను ప్రేమను చూస్తూ
చక్కని బ్రతుకును సాగించండీ
చిన్నారి లోకం మనదేనండీ
చీకు చింతలట లేవండీ మరి...

— సుందరం

పల్లెపడుచు

చిత్రకారుడు: శ్రీ పై. పూర్ణచంద్రరావు

కథానిక

సినిమా సర్దా

శ్రీ అమర సుందర్

"గోవు మాలచ్చిమి"

చిత్రకారుడు: శ్రీ యస్. సూర్యం

ఆవుతల్లి

వేజండ్ల సాంబశివరావు

ఆవుతల్లినంచు- అల్లారుముద్దుగా
సాకుచుండినారు - సంతసాన
మచ్చుకైన నాకు -
మనసులో స్వార్థము
లేదుబిడ్డ! ఎపుడు - లేదులేదు.
★
పొట్టకింతనాకు - పట్టెడువచ్చిన
వేయగానె మీకు - వేడ్క-తోడ
మంచి పాలనిత్తు -
మారు మాటయె లేక
ఉదయమందు సంజ -
యెదలయందు.
★
గడ్డిమేయనీక - దుష్టు
కట్టితో నన్ను
కొట్టిరేని బాధ - కోర్వలేక
నిండు మనసుతోడ -
దండిగా పాలను
ఇవ్వజాలనాడు - ఇవ్వజాల.
★
నవ్వుతాలుకాదు -
నన్నంద రందురు
సాధుభావమొప్పు- జాతియంచు
చిన్నవాడరార తిన్నగానాచిన్ని
గంగటోలునిమురు-గార మొప్ప.

కొత్త సోవియట్ పుస్తకాలు

'కాశ్మీరుగీతాలు' 'మంచుబంతి'

భారతదేశానికి రెండుసార్లు వెళ్ళిన ఉజ్బెక్ గ్రంథకర్త మరఫ్ రషిదోవ్ "కాశ్మీరుగీతాలు" అనే పుస్తకం రచించాడు. ఇది తేనెటీగ, పువ్వును గురించిన ఒక భారతీయ కథ ఆధారంగా రచించబడింది. ఉజ్బెక్‌స్థాన్ కవయితల సంఘంలో ఈ పుస్తకం చర్చింపబడి ప్రశంసల నందుకుంది. ఈ సందర్భంలో శ్రోతల కోరికపై కవయిత భారత ప్రజల జీవితంగురించీ, సంస్కృతి గురించీ తన అభిప్రాయాలను తెలియజేశారు.

♦ ♦ ♦

పిల్లలకోసం "రవి, శశి" అనే పుస్తకం వ్రాసి, భారతీయ పాఠకులకు బాగా పరిచయస్తుడయిన సెర్జీ బుద్దక్ "మంచు బంతి" అనే కొత్తి పుస్తకం రచించాడు. ఆర్కిటిక్ ప్రాంతంలో పట్టుకొనబడి, తరవాత భారతీయ బాలలకు బహుమతిగా భారతదేశంలోని ఒక జంతుప్రదర్శన శాలకు బహూకరింపబడిన ఒక ధృవ మండలపు ఎలుగుబంటిని గురించి రచింపబడినదీ పుస్తకం.

భారత ప్రభుత్వం అవిసె నూనెపై ఎగుమతి తన్నుతు రద్దు చేసింది.